# అసలు ఏం జరిగింది?

రచన: భమిడిపాటి వెంకటరావు B. A.

"ప్రసాదరావుగారి ఇంట్లో ముందురోజు రాత్రి చాలా గడబిడ జరిగింది." అందరికి పెద్దగా కేకలు వినిపించాయి. కాని ఎందుకో ఎవరికీ తెలియలేదు. మరునాడు ఉదయం అయ్యేసరికి ప్రసాదరావుగారి భార్య లీల ఊరిలో వాళ్ళకు కనిపించలేదు.

ఇంకే ముంది ఆ ఊరిలోని అమ్మలక్కలు సుబ్బమ్మ, రామమ్మ, వెంకప్ప, రంగమ్మ అక్కయ్య, సీతమ్మ పిన్ని, లచ్చప్ప అత్తగారు నీలాటి రేవువద్ద చర్చ ప్రారంభించారు.

"అసలు రామారావుగాడు దాన్ని ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు కదా! ఇంతలోనే జగడమా" అంటు వెంకప్పగారు అన్నారు.

"ప్రేమ పెళ్ళిళ్ళు అంటే అంతేనే" అని అందుకొంది అచ్చప్ప అత్తగారు.

అసలు వాళ్ల ఇద్దరుకు పెండ్లి ఏలాగ అయింది అన్న సంగతి గూర్చి చర్చ ప్రారంభించారు.

"రావు కాలేజీలో చదువుకొనే రోజులలో ఈ నంగనాచి కూడా అక్కడే చదివే దట ఒకనాడు దానిమీద మోజుపడి రావుగాడు కాలేజీనుంచి వస్తూ అడిగేశాడట "నన్ను పెళ్ళి చేసుకుంటావా" అని. ఎట్టిగా బుట్టిగా ఉన్నాడు కదా అని ఒప్పేసుకుందట! లీల. అంతే పెళ్ళిలేదు దిబ్బాలేదు. రిజిష్టరీ మేరేజట, రిజిష్టరీ మేరేజి అంటూ ముగించింది రామమ్మగారు.

"అబ్బే అసలు వాళ్ళ లవ్ కోర్టు అది కాదు లీలే వాడిని బుట్టలో వేసుకొందట" అంది రగ్గమ్మ అక్కగారు.

"మీ ఇద్దరికీ అసలు ఏం తెలియదు. మొన్న నేను పట్నం ఆసుపత్రికి వెళ్ళినపుడు అక్కడ అనుకొంటూంటే విన్నాను. కాలేజీకి వెళతూ రావుగాడి సైకిలికి ఈ చిత్రాంగి సైకిలు గుద్దించి వేసిందట. ఇంకేముంది ఇద్దరూ నేల పడ్డారు.

గాయాలు తగిలి ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ వాళ్ళకు లవ్ అయిపోయింది" అంది సీతమ్మ పిన్నిగారు.

"దీని తస్సాదియ్యా! దీనికి సైకిలు కూడా నడపడం వచ్చునటే" అని అమ్మలక్కలంతా బుగ్గమీద వేళ్లు వేసుకున్నారు.

ఇందులో విచిత్రం ఏముంది. పట్నంలో ఆడోళ్లంతా సైకిలేమిటి మొగోళ్లని కూడా కూకోబెట్టుకొని కారులలోను అవేవో "డుర్" మనే సైకిళ్లు నడుపుతూ ఉంటే అని ముగించింది లచ్చప్పఅత్తగారు.

దాని కళ్ళకు జోడు, కాళ్ళకు జోడు ఆ రంగు నైలాన్ చీరలు, మొగానికి ఆ బూడిద, పెదిమలకు ఆ రంగుతో చూచిన నాడే అనుకున్నాను. "ఈ రంగసాని వాడితో కాపురం ఒక సంవత్సరమైనా వెళ్ళబుచ్చుతుందా! అని" అనిసాగదీసింది రామమ్మగారు.

మొగుడు దెబ్బలాడితే మట్టుకు పారిపోవాలా! ఏ తప్పు లేకుండా నన్ను మా ఆయన చిదగ కొట్టడంలేదూ? మా అత్తగారు కోరంటకం పెట్టినా, నేను పల్లెత్తు మాటైనా ఎప్పుడైనా అని ఎరుగుదునా. అప్పుడే 10 సం॥ పైగా అయింది, కాపురానికి వచ్చి" అని తనకు లీలపై ఉన్న అక్కసు వెళ్ళబోసుకుంది రంగమ్మ అక్కయ్యగారు.

---

<u>గమనిక</u>

అగమ్యం అనే కథ

13 వ, పేజీ తరువాయి 20 వ పేజీలో చూడవలెను.

---

ఎవరు ఎలా పోతే మన కెందుకే పోదాం పదవే అంటూ దారి తీసింది రామమ్మగారు. తరువాత ఎవరిదారిని వాళ్లు ఇళ్లకు చేరుకున్నారు.

* * *

"అసలు మీ ఇద్దరికి జగడం ఎందుకొచ్చిందయ్యా?" అంటూ ఆదారిని పోతున్న రామారావును రచ్చబండ వద్ద కూర్చున్న ప్రక్కింటి సుబ్బయ్యగారు ప్రశ్నించారు. సుబ్బయ్య రామారావుకు ముఖపరిచయము మాత్రమే ఉంది. వెంటనే ప్రక్కనున్న ఆసాములు అంతా తలకొక సలహా తలకొక మాటా అడగకుండానే గొప్పకి చెప్పేశారు.

అసలు ఆడది పొరపాటున తప్పే చేసిందనుకోండి? ఆ మాత్రందానికే దాన్ని తన్ని తరిమేయాలా? ఆలూ మగలమధ్య ఆ మాత్రం చిన్న జగడాలు రాకుండా ఉంటాయా? నాయనా! నీవు చిన్నవాడివి. ఏమి తెలియనివాడివి, తప్పు ఆవిడదే. అయినప్పటికీ కొంత మనకు సహనం ఉండాలయ్యా పంతులూ!" అంటూ ఒక ఆసామీ సలహా ఇచ్చాడు.

"మీరు ఊరుకోండి? ఎంత చదువుకున్న ఆడదైతే మాత్రం! మొగుడు దెబ్బలాడేడని పారిపోతుందా. ఆ మాత్రం చదువుకున్న జ్ఞానం ఉండనక్కరలేదా? అదే మా ఆవిడైతేనా ఈ పాటికి పులుసులోకి ఎముకలు లేకుండా చిదుగకొట్టియుండే వాడిని అని తనకు ఆడవాళ్ళమీద ఉన్న అక్కసు వెళ్ళబోసుకున్నాడు" ఒక ఆసామీ.

ఈ రబస అంతా ఎందుకు కాని అసలు జరిగిందేదో మీరు తెలుసుకోకుండా పాపం ఆయన మనస్సు ఎందుకు కలత పుచ్చుతారు అంటూ తనకు రామారావు యందున్న సానుభూతిని కనబర్చాడు ఇంకో ఆసామి.

వాళ్ళ మాటలు వినేసరికి రామారావు బుఱ్ఱ తిరిగిపోయింది. వీళ్లకు తన ఇంటి గొడవలు ఎందుకు చెప్పాలని అక్కడ నుంచి తప్పుకున్నాడు.

* * *

(తరువాయి 28 వ పేజీలో)

ఆడపిల్లల వివాహ సమస్యపట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తోంది. వాళ్లకి విద్యా ఉద్యోగావకాశాలు పెంచడంద్వారానూ, మాలాటి త్వరగా పెళ్ళిచేసుకోం అనే - కుర్రాళ్లని హోటలయినా లేని ఊళ్లలో పడెయ్యడం ద్వారానూ- వొంట దగ్గర్నుంచి జీవితంలో అన్నిటా మీ తోడ్పాటు కావాలి నాకు.

అనంతలక్ష్మి మౌనంగా టీ కలిపి అతనికి గ్లాసు అందించింది.

"ఆడది కావలసినప్పుడల్లా ఆమె ముందు నిస్సహాయుడిలా నటించడం ప్రతి మొగాడికీ అలవాటు. మీ కెవ్వరి సాయం అక్కర్లేదు. నా సాయం అసలే అక్కర్లేదు అంది అనంతలక్ష్మి.

టీ కొద్ది కొద్దిగా తాగుతూ "అది సరి కాదు అనంతలక్ష్మీ; మీరు తోడుంటే నేను ఎంత బాగుపడతానో మీకు మాత్రం తెలీదా ? ఊరికే నన్ను పరీక్షిస్తున్నారుగాని' అన్నాడు స్వరూప్.

"చాల్లెండి ఎక్కువ తాగితే వేడిచేసి నిద్ర పట్టదు ? అంటూ అతని చేతిలోని గ్లాసు లాక్కుంది అనంతలక్ష్మి. తను కాళీ చేసింది.

లలితానంద స్వరూప్ మారు మాటాడకుండా మంచం ఎక్కి శాలువా లాక్కుని పడుకున్నాడు.

ఆనంతలక్ష్మి కుంపటీ గిన్నెలూ వొంటింట్లో పడేసి వొచ్చింది.

వెన్నెట్లో హాయిగా నిద్రపోతున్న స్వరూప్ మొహం ఎంత అందంగా ప్రశాంతంగా ఉంది !

"అప్పుడే ఇంత గాఢ నిద్ర !

జాలిగా అతని పక్కన కూర్చుని గుండెలు నెమ్మదిగా రాయసాగింది అనంతలక్ష్మి.

ఇంక స్వరూప్ దగ్గడు, దగ్గకూడదు. ఆ మాట కొస్తే గట్టిగా తుమ్మకూడదు!

"దీనమ్మ కడుపుమాడ ! దారిలో ఈ సైకిలేవిటే అడ్డుగా ? సావిట్లో పెద్దగా అమ్మమ్మ గొంతు.

అనంతలక్ష్మి పరిగెట్టింది.

"దీంతగవెయ్యా ! గుండెల మీదే పడింది తియ్యవే తల్లీ."

అనంతలక్ష్మి నవ్వుతూ హేండిలూ సీటూ పట్టుకుని సైకిలుని ఎత్తుతూ "సైకిలా నల్లపూసా ? కాస్త చూసుకురారూ అమ్మమ్మా ? పోన్లే ఇవాళ నుంచీ నీ గుండెలమీది పెద్ద బరువొహటి దిగిపోయింది...." అంది.

---

## గాంధీజీ పొదుపు విధానాలు

(15 వ పేజీ తరవాయి)

పెద్దమనిషి గ్లాసులో నీరు క్రింద పారబోశాడు. అది చూచి గాంధీజీ మిగుల చింతించారు. గ్లాసెడు నీళ్లు క్రింద ఒలకబోసి వృధా కావించారు ! ఆ నీరు త్రాగుటకు పనికిరాని మాట వాస్తవమే అయినా, ఆ నీటితో తన తలమీది తువ్వాలు తడుపుకొనుటకు వీలయ్యేది.

భారతదేశం మిక్కిలి పెద్దదేశమని గాంధీజీకి బాగా తెలుసు. అందుచేత ఆయన తన దేశస్థులంతా ఒక పాఠం నేర్చుకోవాలని అభిప్రాయపడ్డారు. అది యేమనగా "ఒక ముద్ద అన్నముగాని, ఒక చుక్క నీరు గాని వృధాచేయకూడదు.

(అంగ్లాను వాదం)

---

## అగమ్యం

(20 వ పేజీ తరువాయి)

కాగితం ఉంది. తీసి చూసేను. "మామయ్యా, కొందరి జీవితాలు వడ్డించిన విస్తరిలా ఉంటే, మరి కొందరివి గాలికి కొట్టుకుపోయే ఎంగిలాకులా ఉంటాయి నా జీవితం ఈ కోవకు చెందినది. తల్లి లేదు. తండ్రి ఉన్నా లేనిక్రిందే లెక్క జీవింలో గమ్యం అంతరన్నా సేను. నా జీవితంలో ఆదరించింది నువ్వే. నీ కెప్పుడూ ఋణపడే ఉంటాను. ఈ ఉత్తరం ఇప్పుడు రాసినా తలకింద పెట్టుకుంటున్నా నా అంతం దగ్గరే ఉందని నాకు తెలుసు. ఇది నీకు చేరుతే అంతే చాలు. రాధ" నా కన్నీటిబొట్లు రాధ అగమ్య జీవితానికి తార్కాణంగా నిల్చేయి.

---

## అసలు ఏం జరిగింది

(14 వ పేజీ తరువాయి)

పాపం రావు ఎంత బాధపడిపోతున్నాడో చూడవే రంగమ్మ అక్కయ్యా. ఉదయం సాయంత్రం వంట చేసుకొని ఆఫీసుకు వెళ్ళడం పాపం." అంటూ మొదలు పెట్టింది రామమ్మగారు నీలాటి రేవు వద్ద.

ఎంత గడ్డుకాలం కాకపోతే అప్పుడే 4 నెలలు అయింది. దాని అకరు పికరూ లేదు. ఇంతవరకు అంటూ చెప్పుకుపోతోంది రామమ్మగారు.

ఇంతలోకి వారిదృష్టి అటువస్తున్న బండిమీద పడింది. వెంటనే అందులో ఉన్న స్త్రీ లీలే అని ఇట్టే పోల్చేశారు. అరే లీల మరల తిరిగి వచ్చేసింది అంటే


**యోగాశ్రమము**
**వాల్తేరు**

డాక్టర్లకు సాధ్యముగాక వదలి వేయబడిన అన్ని వ్యాధులకు, చికిత్స చేయబడును. కుష్టు బొల్లి, క్షయ పిచ్చి వ్యాధిగ్రస్తులు, సంతానము లేనివారు నపుంసకులు జీవితానందము కొరకు శ్రీ యోగిగారితో సంప్రదించుడు

వివరములు కోరువారు 12 అణాలు పంపిన ఆశ్రమ నివేదిక పంపబడును.

వచ్చేసిందే! అని అందరూ విస్తుపోయారు. మధ్యాహ్నం అంతా కలిసి లీలను చూడడానికి బయలుదేరారు. అంతా ఒక్కసారి తన ఇంటికి రావడం లీల చూచి ఆశ్చర్యపోయింది. చాపవేసి అందరినీ కూర్చోపెట్టింది.

"బాగున్నావా"? "అంటే బాగున్నావా" అంటూ ఒకరి తరువాత ఒకరు లీలను పలకరించారు. కాని ఎవరూ ఎలాగ ఆవిడను రగంలోకి దించాలో బోధపడక తికమక పడసాగారు.

ఇంతలోకి లీల "వాడిని ఈలాగ తీసుకు రావే పద్మా అంటూ అంటూ చెల్లెలను పిలిచింది.

ఒక పనసపండులాంటి పిల్లాడిని ఎత్తుకొని తీసుకొనివచ్చి "నువ్వీ పెంకివాడు అయిపోతున్నాడే అక్కా అంటూ చేతికి అందించింది పద్మ.

''మా అబ్బాయి మొన్న పుట్టినవాడు'' అంటూ వారిచేతికి ఎత్తుకుందుకు అందించింది లీల

అందరి ముఖాలు గంటువే రక్తపు స్తే చుక్క లేనట్లు పాలిపోయాయి

అసలు ఏం జరిగిందో అప్పుడు అందరికీ బోధపడ్డది.

— —

## వి. వి. టోబ్ పె

(మధ్య పేజీ తరువాయి)

దృశ్యం. ఒక కళావిధానంలో రక్తికట్టినట్లు అన్ని సన్నివేశాలు, అన్ని భావాలు ఒకే కళా విధానంలో రక్తి కట్టవని వారి వాదం. అందువల్ల ప్రపంచంలో ఎన్ని భావాలు, ఎన్ని విషయాలు ఉన్నాయో అన్ని విధములలో వాటిని చిత్రించుట అవసరమని వారు నమ్ముతారు. ఉదాహరణకు ఉదయరాగం తెల్లవారుఝామున పాడిన రక్తికట్టినట్టు రోజులో ఏసమయంలో పాడినకూడ అంతగా రక్తికట్టదు. అందుకనే మన పూర్వులు ఒక్కొక్క రాగము ఒక్కొక్క సమయంలోనే పాడవలయునని సూత్రీకరించారు ఇదేవిధంగా చిత్రకళా జగత్తులో కూడ ఒక్కొక భావము ఒక్కొక్క పద్ధతిలోనే సంపూర్ణ వ్యక్తీకరణను చెందునని టోబ్‌పెగారు అంటారు. జానపద దృశ్యములు, ఊరేగింపులు, దంపుళ్లు, కోతలు, ఇత్యాదివి జానపద శైలిలోనే వేయాలని వారి నమ్మకము. అదేవిధంగా వీరి దృశ్యాలు, గృహోలు జనం ఇత్యాదికి "స్కెచ్" రూపంలో ఉంటే ఎక్కువగా అకర్షిస్తాయి. అంటే చిత్రకారుడు తన భావాలను తన చిత్రకళా విధానాలను జాగ్రత్తగా పొందుపరుచుకొని సరియైన పద్ధతిలో చిత్రములను గీయవలసి ఉంటుంది. ఇటువంటి జ్ఞానము చిత్రకారునకు, లేక కళా పిపాసికి అవసరమని అతను సర్వతోముఖ ప్రజ్ఞ కలిగి ఉండాలని టోబ్‌పెగారు నమ్ముతారు ఒక గాయకుని బొమ్మ గీయవలసినప్పుడు ఏ రాగాన్ని గాయకుడు ఏ అభినయముతో ఏవిధంగా పాడుతాడో ఆ సన్నివేశాన్ని చక్కగ ఊహింపగలిగి ఉండాలి చిత్రకారుడు. అంటే

*With the best Compliments from*

PRAGATI ENTERPRISES

19/153 EDEPALLI

P. B. NO. 37

MASULIPATAM

Manufacturers of Scientific apparatus

for Schools and Colleges

AND

Electrical accessories and appliances

చుక్కాని పాఠకులకు
రిపబ్లిక్ దిన సందర్భమున శుభాభినందనలు

ఆంధ్రదేశంలో అనన్య ప్రచారంగల ఆంధ్రప్రభ (దినపత్రిక), ఆంధ్రప్రభ (వారపత్రిక), ఇండియన్ ఎక్స్‌ప్రెస్, స్క్రీన్, చందమామ, పత్రికలకు ఏజంటుగా బందరు పౌరులకు సేవచేసే అవకాశం కల్గినందుకు గర్విస్తున్నాం.

ఎం. వెంకటేశ్వరరావు
ఏజంటు.

ఓం

ఫొటోలకు తగ్గింపు రేట్లు
పాస్‌పోర్టు ఫొటోలు, గ్రూపు ఫొటోలు,
పిల్లలఫొటోలు మా ప్రత్యేకత
వి. ఆర్. ఫొటో సెంటరు
దుర్గామహల్ రోడ్డు, బందరు.
రేట్లు స్టూడియోవద్ద తెలిసికొన ప్రార్థన
ఫొటోగ్రాఫర్ :- పరిమి వెంకటరామయ్య